క్లుప్తంగా

ఆహ్వానం



మంత్రి హరీశ్‌రావుకు పత్రిక అందిస్తున్న నాయకులు

దుబ్బాకటౌన్: ఈ నెల 22, 23వ తేదీల్లో దుబ్బాక పట్టణంలో నిర్వహిస్తున్న పోచమ్మ బోనాల ఉత్సవానికి రావాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును గురువారం అంబేడ్కర్ సంఘం నాయకులు కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో నాయకులు ముత్యం, కాల్వ లింగం, కౌన్సిలర్ యాదగిరి, కో–ఆప్షన్ సభ్యుడు స్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేశ్, తదితరులున్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీకి జలాభిషేకం



జలాభిషేకం చేస్తున్న తండావాసులు

నంగునూరు(సిద్దిపేట): మండుటెండలో చెరువు మత్తడి దూకడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం జేపీ తండావాసులు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీకి గోదావరి జలాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుక్యా భిక్షపతినాయక్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో నిండని లచ్చలాయచెరువు ఎండాకాలంలో మత్తడి దూకడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ జ్యోత్స్న, నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ ఆంజనేయులు, వార్డుసభ్యులు కనకవ్వ, రంగవ్వ, మమత, భాస్కర్, సంపత్, సంజీవ్, నరేశ్, కృష్ణమూర్తి, లక్ష్మణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటులో మద్దతు ధర చట్టం చేయాలి



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): పార్లమెంటులో మద్దతు ధర చట్టం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు నక్కల యాదవరెడ్డి అన్నారు. అఖిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక కార్యాలయంలో ఏఐకేఎస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు నర్సిరెడ్డి, నాయకులు సిద్దులు, మల్లేశం, రాములు, ప్రభాకర్, రమ, అరుణ్, శ్రీనివాస్, నరేశ్, సాయిలు పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని రాంసాగర్ గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యాక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, నీల భిక్షపతి, దాసరి మహేశ్, తాడూరి మల్లేశం, ఎల్లయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ స్వరూపరాణి తదితరులు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిలోని 10వ వార్డులో చేపట్టిన సీసీరోడ్డు పనులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, కౌన్సిలర్ తుమ్మలపల్లి లీలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు లింగం, నరేందర్, జుబేదా ఖతూన్, సురేష్, కో–ఆప్షన్ సభ్యురాలు అంజనాదేవి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీధర్‌రెడ్డి, ఏఈ శ్రీకాంత్, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



మహిళకు అద్దాలు అందజేస్తున్న చైర్‌పర్సన్ వనిత తదితరులు

దుబ్బాక: కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలోని 1వ వార్డులో కౌన్సిలర్ నిమ్మ రజిత, కమిషనర్ పాతూరి గణేశ్‌రెడ్డితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలకృష్ణ, రాజవ్వ, బీఆర్‌ఎస్ నాయకులు రాజమౌళి, వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు, తదితరులున్నారు.

సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి



శిలాఫలకం ప్రారంభిస్తున్న ఎంపీపీ సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య తదితరులు

మిరుదొడ్డి(దుబ్బాక): సబ్బండ వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నట్లు ఎంపీపీ గజ్జెల సాయిలు, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలో రూ.1.12కోట్ల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సీసీ కల్లాలు, పాడి గేదెల షెడ్ల నిర్మాణాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని కులవృత్తులకు జీవం పోసేలా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును సొంతం చేసుకున్న భూంపల్లి రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయిలో సైతం ఉత్తమ అవార్డుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముందు గ్రామంలో జరుగుతున్న బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవంలో భాగంగా పెద్ద పట్నం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సూకూరి లక్ష్మిలింగం, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, భూంపల్లి సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎర్మని దుబ్బ రాజం, మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఐతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి జుబేర్‌పాషా



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న జుబేర్‌పాషా

ములుగు(గజ్వేల్): మత సామరస్యానికి ప్రతీక అయిన రంజాన్‌ను ముస్లింలు ఆనందంగా జరుపుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన కార్యదర్శి, ఏ.జెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ జుబేర్‌పాషా కోరారు. ములుగు మండలం కొత్తూరు గ్రామంలోని ముస్లింలు, నిరుపేదలు, పంచాయతీ కార్మికుల 50 కుటుంబాలకు రూ.లక్ష సొంత డబ్బులతో రంజాన్ తోఫా కింద స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. ముస్లింల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారు. అన్ని మతాలు, సంప్రదాయాలను గౌరవించే పార్టీ బీఆర్‌ఎస్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలమల్లేష్, మాజీ సర్పంచ్ చెట్టి సురేష్‌గౌడ్, ఉపసర్పంచ్ ప్రభాకర్, వార్డుసభ్యులు వెంకటేశ్, స్వామి, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోగని రవి, నాయకులు విష్ణు, సత్యం పాల్గొన్నారు.

వైకుంఠధామ పర్యవేక్షణ కమిటీతో సమావేశం



వైకుంఠధామాన్ని పరిశీలిస్తున్న రాజనర్సు తదితరులు

సిద్దిపేటజోన్: ప్రశాంత్‌నగర్ వైకుంఠధామాన్ని రోల్ మోడల్‌గా సుందరీకరణ చేద్దామని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. గురువారం మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు వైకుంఠధామ పర్యవేక్షణ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠధామంలో చేపట్టే పనులపై చర్చించారు. స్మృతివనం, నూతన వైకుంఠరథం, సీసీ రోడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు విఠోభ, సుందర్, రాజేశం, శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ అధికారులు రంజిత్ పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

మద్దూరు(హుస్నాబాద్): అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న లద్నూరు గ్రామ సర్పంచ్‌ను బీఆర్‌ఎస్ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయడం లేదని బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగాల మనోజ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ భూసమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని బాధితులు సర్పంచ్ వద్దకు వెళ్తే దడావత్‌ల పేరుతో ఇరువురి వద్ద డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించకపోగా వారిని ఇబ్బందులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న సర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్య ఈ ఒక్క గ్రామంలోనే కాదు ఉమ్మడి మద్దూరు మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి సామాన్య ప్రజలకు ఎక్కడ కూడా న్యాయం జరగడం లేదన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల్లో అమలులో కూడా నాయకులు వసూలుకు పాల్పడుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దమ్ముంటే ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని సవాల్ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు భాను, నర్సయ్య, చంద్రశేఖర్, బుచ్చయ్య, వీరయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై ఫిర్యాదు

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో కొద్దిరోజుల క్రితం ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా నియామకమైన అరేల్ల మహేశ్‌పై చర్యలు తీసుకోవాలని ఆలయ ధర్మకర్త సాయియాదవ్ గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. భక్తుల నుంచి అక్రమంగా డబ్బులు తీసుకొని దర్శనానికి పంపిస్తున్నాడని, ఇదేమిటని ప్రశ్నిస్తే అమర్యాదగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. గతంలో మహేశ్‌పై నేరారోపణలు ఉన్నా ఉద్యోగం ఎలా ఇచ్చారని, ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగించే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మహేశ్‌ను వెంటనే విధుల నుంచి తీసివేయాలని కోరారు. ఆలయ ఈవో బాలాజీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయమై కమిషనర్ సానుకూలంగా స్పందించి అతనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న అనిత

చేర్యాల(సిద్దిపేట): బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి అనిత అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వార్డుస్థాయి బాలల పరిరక్షణ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా 12వ వార్డు కమిటీ చైర్మన్‌గా కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, కన్వీనర్‌గా అంగన్‌వాడీ సూపర్వైజర్‌ను ఎన్నుకున్నారు. అనంతరం అనిత మాట్లాడుతూ.. 18సంవత్సరాలు దాటిన తర్వాత అమ్మాయికి, 21 సంవత్సరాలు దాటిన తర్వాత అబ్బాయికి వివాహం జరిపించాలన్నారు. బాల బాలికలకు సంబంధించి ఏమైన సమస్యలుంటే చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ 112, 100, 1098కు ఫోన్‌చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, వీవో లీడర్, వీవో సభ్యులు, ఏఎల్ఎంఎస్‌సీ సభ్యులు, కిశోర బాలబాలికలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలి

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి రంజిత్ భోజన సమయంలో కాలుజారి పడటంతో ఎడమ చేతు విరిగింది. ఈ నెల 3న తెలుగు పరీక్ష రాసి పాఠశాలకు వెళ్లిన తర్వాత సాయంత్రం ఈ సంఘటన జరగడంతో ఉపాధ్యాయులే ప్రభుత్వ అస్పత్రికి తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేయించారు. మరునాడు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వాళ్లు వచ్చి రంజిత్‌ను ఇంటికి తీసుకెళ్లారు. పరీక్షలు అన్ని మద్దూరు మండలం కూటిగల్ నుంచి విద్యార్థి వచ్చి హుస్నాబాద్‌లో పరీక్షలు రాసి వెళ్లాడు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన వైద్యం చేయిస్తామని చెప్పిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కనీసం విద్యార్థి ఆరోగ్యం గురించి కూడా తెలుసుకోకపోవడంతో తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లారు. విద్యార్థినిని హన్మకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లడంతో వైద్యులు ఆపరేషన్ చేయాలని చెప్పడంతో అక్కడే చేర్పించారు. గురుకుల పాఠశాలలో పిల్లలు భద్రంగా ఉంటారని పంపిస్తే గాయం అయిన ప్రిన్సిపాల్ పట్టించుకోకపోవడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కేపీఆర్ ఫంక్షన్‌హాల్ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 16న జగదేవ్‌పూర్ మండలంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ బాలేషంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కొండపోచమ్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, రైతుబంధు మండల కో–ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

ఫిర్యాదుదారులతో ఫ్రెండ్లీగా నడుచుకోవాలి

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌ను గురువారం గజ్వేల్ ఏసీపీ రమేశ్ సందర్శించారు. స్టేషన్‌లో పోలీసుల విధులు నిర్వహణ రిజిస్టరు పరిశీలన, గ్రామాలకు కేటాయించిన కానిస్టేబుళ్ల పనితీరులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల వివరాలు అందుకు గల కారణాలను గుర్తిస్తున్నారా అన్న విషయాలను ఎస్సై పుశ్పరాజ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ ఏర్పడేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **భూ రికార్డులు సరిచేయాలి**

తొగుట(దుబ్బాక): రెవెన్యూ రికార్డులు సరిచేయాలని కోరుతూ మండలంలోని లింగాపూర్ గీత పారిశ్రామిక సహకార సంఘం నాయకులు తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 118 సర్వే నంబరులో గీత పారిశ్రామిక సహకార సంఘానికి 4.04 ఎకరాల భూమి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ భూమిని డబుల్ బెడ్రూం ఇళ్లకు కేటాయించినట్టు రెవెన్యూ రికార్డులో నమోదు చేశారని తెలిపారు. వీఆర్‌వోల నిర్లక్ష్యం మూలంగా పొరపాటు జరిగిందనీ, రికార్డులు సరిచేసి తమకు న్యాయం చేయాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు అల్వాల కిష్టాగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

◆ **ఆదర్శప్రాయుడు అంబేడ్కర్**

గజ్వేల్‌రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లు డాక్టర్ రమేశ్‌బాబు, విజయభాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

◆ **రాజీమార్గంతోనే సమస్యలు పరిష్కారం**

హుస్నాబాద్‌రూరల్: పల్లె ప్రజలు పంతాలకు పోయి సమస్యలను తెచ్చుకొని కోర్టుల చుట్టూ తిరుగొద్దని, రాజీమార్గంలో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని జూనియర్ మున్సిఫ్ కోర్టు సివిల్ జడ్జి శివరంజని అన్నారు. గురువారం రాత్రి గాంధీనగర్‌లో ఏర్పాటు చేసి న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, యువతకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతి, ఏజీపీ రామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిత్తారి రవీందర్, మాజీ లోక్ అదాలత్ సభ్యుడు జనగామ రామకిషన్‌రావు పాల్గొన్నారు.

◆ **నేడు మార్కెట్‌యార్డుకు సెలవు**

హుస్నాబాద్: అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డుకు సెలవు ఉన్నందున రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకురావొద్దని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజని ఒక ప్రకటనలో సూచించారు. తిరిగి శనివారం రైతులు తమ ఉత్పత్తులను అమ్మకానికి తీసుకురావాలని కోరారు. అదే విధంగా పొద్దుతిరుగుడు కొనుగోలుకు మార్కెట్ యార్డులో బార్దాన్ కొరత కారణంగా ఈ నెల 17వ తేదీన పొద్దుతిరుగుడు అమ్మకానికి తీసుకురాగలరని, దీనికి రైతులు సహకరించాలని కోరారు.

◆ **అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

హుస్నాబాద్: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఎంపీపీ లకావత్ మానస చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీవరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, అయూబ్, ఫైర్ ఔట్ పోస్ట్ ఇన్‌చార్జ్ నరేశ్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

◆ **కేఆర్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్**

సిద్దిపేటజోన్: రంజాన్ మాసం ఉపవాస దీక్షల నేపథ్యంలో గురువారం కేఆర్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నీమ్రా గార్డెన్‌లో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ వంశీధర్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ముస్లింలు, ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

ర్యాంపు నిర్మాణానికి కృషి చేయాలి



మంత్రి హరీశ్‌రావుతో తిప్పారం నాయకులు

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం గ్రామ శివారులో నిర్మితమైన మల్లన్నసాగర్ కట్టపైకి వెళ్లేందుకు ర్యాంపు నిర్మించాలని సర్పంచ్ లక్ష్మి, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు కోపూరి కిష్టారెడ్డిలు మంత్రి హరీశ్‌రావును కోరారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్ ఆధ్వర్యంలో వారు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంత్రిని కలిశారు. గ్రామాభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, తిప్పారం వద్ద కట్టపైకి వెళ్లేందుకు ర్యాంపు నిర్మాణం జరిగేలా చూడాలని వేడుకున్నారు. దీనికి స్పందించిన మంత్రి హరీశ్‌రావు తిప్పారం వద్ద ర్యాంపు నిర్మాణం జరిగేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులకు లిఖిత పూర్వక లెటర్‌ను పంపారని వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి నిధుల విషయమై గడా కోటాలో నిధులు మంజూరు చేయిస్తామన్నారన్నారు. స్పందించిన మంత్రి హరీశ్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి గ్రామాధ్యక్షులు బూసిరెడ్డి మల్లారెడ్డి, కోరె ఈశ్వరయ్య, కుమార్, గడ్డం నర్సింలు, బ్రహ్మచారి, అశోక్, వీరాంజనేయులు పాల్గొన్నారు.

చేపలు పట్టుకునే హక్కు కల్పించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

తొగుట(దుబ్బాక): మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో చేపలు పట్టుకునే హక్కు కల్పించాలని కోరుతూ తుక్కాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్లన్నసాగర్ నిర్మాణంలో సాగుభూమి కోల్పోయి ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్‌లో 8 గ్రామాలు పూర్తిగా ముంపునకు గురయ్యాయని చెప్పారు. ఈ గ్రామాల్లోని చెరువులు, కుంటలు సుమారు 80వరకు మునిగిపోయినట్టు తెలిపారు. మత్స్యసంపదతో ఉపాధి పొందిన తాము ప్రస్తుతం పస్తులుండే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మత్స్యకారుల కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నర్సింలు, ఉప్పలయ్య, స్వామి, రమేశ్, బాల్‌రాజు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాలకు తరలిరావాలి



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలందరి అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడని కౌన్సిలర్లు సాకి ఆనంద్, గ్యాదరి రవి, నాయిని చంద్రంలు అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ తదితరులు హాజరవనున్నారని, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామస్వామి, భూమయ్య, శ్రీనివాస్, కనకయ్య, ఇస్తారి, జగన్, మల్లయ్య, రాజమల్లయ్య, బాలమల్లు, బురక బాలనర్సు, మల్లేశం, పురుషోత్తం, శివరాజం, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవే లక్ష్యం



అంబలి వితరణ చేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ వంశీధర్‌రావు

సిద్దిపేటరూరల్: కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ప్రజల సేవ లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఫౌండేషన్ చైర్మన్ వంశీధర్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి, చలివేంద్రాన్ని వంశీధర్‌రావు ప్రారంభించారు. రాబోవు రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌గౌడ్, వెంకట్, శ్రీకాంత్‌గౌడ్, అంజి, వేణు, శ్రీకాంత్, లింగం, కనకయ్య పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో చలివేంద్రంతో పాటు అంబలి కేంద్రాన్ని కేఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల వంశీధర్, ప్రముఖ విద్యావేత్త జగ్గమల్లారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కొండం రాజ్‌కుమార్, ఎజాజ్ పటేల్, సురేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఖాదీర్, యూసుఫ్, శ్రీకాంత్, కనకయ్య, అంజి, వేణు, దేవరాజ్, రంజిత్, రాజు, రవి, శంకర్, గౌరీ శంకర్, జువ్వన్న రమేశ్, మహేందర్, చిరు, శివ పాల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి



రోడ్డుపై ధర్నా చేస్తున్న నాయకులు

దుబ్బాక: మండల కేంద్రంలోని స్వామి వివేకానందుడి విగ్రహాన్ని బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. దుండగులు విగ్రహాన్ని పగలగొట్టడంతో విరిగి రోడ్డుపై పడింది. గురువారం ఉదయం అది గమనించిన హిందూ సంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీల నాయకులు ధర్నా చేపట్టారు. రోడ్డుపై బైటాయించి విగ్రహం ధ్వంసం చేసిన వారిని పట్టుకొని వారిపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. దీంతో విషయం తెలుసుకున్న ఎస్సై చైతన్య కుమార్‌రెడ్డి ఘటన స్థలానికి చేరకొని నిందితులను గుర్తించి శిక్షిస్తామని నిరసనకారులకు హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. పోలీసులు దుండగుల కోసం సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, నాయకులు వేణుగోపాల్, నరేశ్‌గుప్తా, రాజ్‌గోపాల్, నర్సింలు, మల్లేశ్, ప్రభు తదితరులున్నారు.

కేజీబీవీలో అడ్మిషన్లు ప్రారంభం

తొగుట(దుబ్బాక): మండల కేంద్రంలోని కేజీబీవీలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 60 సీట్లు, 7వ తరగతిలో 6, 8వ తరగతిలో 02, 9వ తరగతిలో 6సీట్లు ఖాళీగా ఉన్నట్టు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు రెండు ఫొటోలు ఈ నెల 24వ తేదీ లోపు పాఠశాల సమయంలో అందజేయాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 9948313001, 7702379220 నంబర్లలో సంప్రదించాలని ఆమె సూచించారు.

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మండల కేంద్రంలో గల కేజీబీవీలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 2023–24 సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించినట్లు పాఠశాల ప్రత్యేకాధికారి నీరజ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అడ్మిషన్ కావాల్సిన విద్యార్థులు వారి ఆధార్ కార్డు జిరాక్సు, రెండు ఫొటోలను ఈనెల 24వ తేదీలోపు పాఠశాలలో ఇవ్వగలరని తెలిపారు. వివరాలకు ఫోన్ నం 9505754157ను సంప్రదించాలన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం



గజ్వేల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగదేవ్‌పూర్ మండల వనరుల కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట్‌కిరణ్ మాట్లాడుతూ.. యూటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలు, పాఠశాలల అభివృద్ధికి నిరంతరం ఉద్యమం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శివుడు, ప్రధాన కార్యదర్శి రాజనర్సింలు, నాయకులు కృష్ణ, రామచంద్రం, రమేశ్, మంజుల, లతా, శుభాషిణీ, పుష్ప, శారద పాల్గొన్నారు.

గజ్వేల్: గజ్వేల్‌లోని యూటీఎఫ్ కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ వలీ అహ్మద్, నాయకులు రవీందర్, చంద్రారెడ్డి, వి.సత్యనారాయణ, ప్రభావతి, సుధాకర్, నిర్మల, విఘ్నేశ్వర్ రెడ్డి, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌పాషా, సక్రియా తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద మండల ఉపాధ్యక్షురాలు కె.ఉమారాణి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రాజిరెడ్డి, మల్లేశం, ప్రశాంత్‌కుమార్, చంద్రయ్య, రాజు, కనకయ్య, రజిత, చంద్రమౌళి, సుభాష్‌రెడ్డి, మల్లికార్జున్, ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.